తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జులై 20, 2025 | సంపుటి-1 సంచిక-220 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily




# విజన్ 2047
## ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్ ఖాయం

- దశాబ్ద కాలంగా ఎంతో ప్రగతి సాధించాం
- సాంకేతికతలో పోటీ పడుతున్నాం
- ఐఐటీహెచ్ లో దేశం గర్వించదగ్గ ఇంజనీర్లను తయారు
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- 14వ ఐఐటిహెచ్ తకోత్సవంలో డిగ్రీలు అందజేసిన మంత్రి

దేశం గర్వించదగ్గ ఇంజనీర్లను ఐఐటి హైదరాబాద్ అందిస్తుందని, విజన్ 2047గా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. శనివారం ఆయన సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. సాంకేతిక పరివర్తన పురోగతిలో, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్ మిషన్‌లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. భారతదేశం యొక్క సాంకేతిక పరివర్తన పురోగతిని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, సెమీకండక్టర్ మిషన్‌లో ఎంతో ప్రగతి సాధిస్తున్నామని తెలిపారు. 60 సంవత్సరాల ఆకాంక్ష తర్వాత భారతదేశం చివరకు 2025 లో తన మొదటి వాణిజ్యస్థాయి చిప్‌ను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని తిరిగి రెండు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నడిపించాలని నేటి యువతకు పిలుపునిచ్చారు. ఐఐటి హైదరాబాద్ సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

వివరాలు 3లో



# ఆత్మహత్యలపై అవగాహన ఏదీ?
## సోషియాలజిస్టుల పాత్ర పెరగాలి!

సిరి సంపాదకీయం

ఆత్మహత్య తీవ్రమైన సమస్య అంటే సమాజంలో ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వాలు మొద్దు నిద్ర పోతున్నాయి. ఈ ప్రపంచంలో ప్రతీ సంవత్సరం సగటున పది లక్షల మంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మేధావి వర్గానికి చెందిన ఓ రచయిత ఆత్మహత్యలపై విశ్లేషించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ సంపాదకీయం ఇవ్వబడుతోంది. అయితే పరిష్కారంలేని సమస్యగా శతాబ్దాల తరబడి మానవుడిని ఇబ్బంది పెడుతున్న అంశం ఆత్మహత్య. ఇటీవలిగా ఒక్క ఉమ్మడి మెదక్ జిల్లాలోనే వ్యాపారులు, రైతులు, విద్యార్థుల ఆత్మహత్యల పరంపరను పరిశీలిస్తే పరిస్థితి ఏమిటో అర్థమవుతోంది. మనదేశం ఆత్మహత్యలలో 41వ స్థానాన్ని తీసుకుందంటే పరిస్థితులు ఎలావున్నాయో అర్థం

మిగతా 2లో..



# పోలీసుల పనితీరు భేష్

- సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ పని తీరు బాగుంది
- పోలీసు స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలి
- రికార్డ్స్ మెంటేనేన్స్ చేయాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్
- పట్టణ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

4

# ఆరోగ్యంపై అలసత్వం వద్దు



- ఆరోగ్యం బాగుంటేనే విధులు సక్రమంగా నిర్వర్తిస్తాం
- ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రతి రోజు యోగా చేయాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ

4



# జర్నలిజం.. సామాజిక బాధ్యత

- ప్రజలకు, ప్రభుత్వానికి వారధియే మీడియా
- సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తాం
- ప్రభుత్వ విజన్ ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మిడియా సహకరించాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి

5

# సీఎం సార్! మా కుటుంబాన్ని ఆదుకోండి

- సెల్ఫీ వీడియోలో తన గోడు వెళ్లబుచ్చుకున్న మృతుడు రమేష్
- అప్పులోల్ల ఒత్తిడిలు తాళ్లలేక టీవర్ రమేష్ ఆత్మహత్య



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక నమ్మినవారే మోసం చేయడంతో చివరికి మరణమే శరణ్యమనుకొని మెదక్ పట్టణానికి చెందిన కాముని రమేష్ (54) అనే ఉపాధ్యాయుడు శనివారం మేడ్చల్ లో ఓ లాడ్జింగ్ లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడటంతోపాటు తన మరణానికి గల కారణాలు సెల్ఫీ వీడియోలో చిత్రీకరించి తన స్నేహితులకు, బంధు వులకు పంపించారు. మృతుడు రమేష్ కు భార్య మాధవి, ఇద్దరు కుమారు ఉన్నారు.

-మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

2

# ఆత్మహత్యలపై అవగాహన ఏదీ?

మొదటి పేజీ తరువాయి...

చేసుకోవచ్చు. రోజూ మన చుట్టూ ఉండే వ్యక్తులే ఆత్మహత్యకు పాల్పడతారు. కానీ గుర్తించడం ఎలా? ఎవరు ఎప్పుడు ఆత్మహత్యకు పాల్పడతారో మనం చెప్పలేం కాబట్టి మారుతున్న సామాజిక మానసిక పరిస్థితులపై నిరంతర అవగాహన పెంచుకునే దిశగా పనిచేయాలి. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు, సోషియాలజిస్టుల నడుమ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఉండాలి. వాటిపై డిస్కస్ చేసుకోవడానికి వేదికలు ఏర్పడాలి. ముఖ్యంగా వ్యక్తిగత పర్సనాలిటీకి ఎంత ప్రాముఖ్యత ఉందో అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యత మన సమాజ పోకడలకు, నమ్మకాలకు, జీవన పరిస్థితుల మార్పునకు ప్రాముఖ్యత ఉంటుందని గుర్తెరగాలి. అంటే ఆత్మహత్యలను అర్థం చేసుకోవడంలో వాటిని నివారించడంలో సైకాలజిస్టులకు, సైకియాట్రిస్టులకు ఎంతటి పాత్ర ఉంటుందో సోషియాలజిస్టులకు అంతకుమించిన పాత్ర ఉంటుందనే అవగాహన మనకు పెరగాలి.

ఒక సమాజంలో జరిగే ఆత్మహత్యల ఎక్కువ తక్కువలకు ఆ సమాజంలో జరిగే అంశాలతో అవినాభావ సంబంధం ఉంటుంది. ఈ సామాజిక అంశాలను అర్థం చేసుకోలేనంత వరకు వ్యక్తి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడనే వ్యక్తిగత కారణాలను కనుక్కోలేము. అందుకే హత్యలు, ఆత్మహత్యలు సాధారణంగా ఒక క్లస్టర్ గా ఒకే గ్రూపులో దాదాపు ఒకే రకంగా ఒక సబ్ కల్చర్ లాగా జరుగుతూ ఉంటాయి. ఒక ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేసాడంటే వెనువెంటనే అటువంటి వాటిని వరుసగా చూస్తుంటాం. ఒక అమ్మాయి గ్యాంగ్ రేప్ కి గురైందంటే వెనువెంటనే అటువంటి కేసులే మరికొన్నింటిని చూస్తుంటాం. అలాగే ఒక వ్యాపారి లాడ్జీ రూంలో ఆత్మహత్య చేసుకున్నాడంటే వెనువెంటనే మరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అలాంటి బిజినెస్ మనుషులే అదే విధంగా హోటల్ రూంలలో ఆత్మహత్య చేసుకోవడం చూస్తుంటాం. రైతుల ఆత్మహత్యలు దాదాపు పోతపోసినట్టుగా ఒకేరకంగా పురుగుల మందు తాగడం వలన జరగడం ఎన్నో సార్లు చూసి ఉండి ఉంటాం. అంటే ఇవన్నీ ఒక ప్యాటర్న్ ని ఎందుకు కలిగి ఉన్నాయి?. సినిమా హీరోలు , ప్రేమికులు, రైతులు ఇలా ఒక్కొక్కరు ఒక్కో సబ్ కల్చర్ అనుకుంటే వారి ఆత్మహత్యలు దాదాపు ఒకే రకమైన సబ్ కల్చర్ లో జరుగుతుంటాయి. అవి కూడా ఒకటి జరిగిన వెంటనే దాని గురించి మనం పేపర్లలో టీవీల్లో చూసేలోపు అటువంటివే మరికొన్ని దర్శనం ఇస్తుంటాయి. క్లస్టర్ లాగా ఒకేచోట గుమికూడినట్లు కనిపిస్తుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనినే పవర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ పవర్ ఆఫ్ ఇమిటేషన్ అంటాం. యాసిడ్ దాడి చేసే వాడు కేవలం యాసిడ్ మాత్రమే పోయడం లేదు. ఈ విధంగా యాసిడ్ పోయవచ్చు అని వాడిలాంటి ఇతర ప్రేమోన్మాదులకు కమ్యూనికేట్ చేస్తున్నాడు. గ్యాంగ్ రేప్ చేసేవారు రేప్ మాత్రమే చేయట్లేదు ఇలా చేయవచ్చు అని కమ్యూనికేట్ చేస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న బిజినెస్ మ్యాన్ ఆత్మహత్య చేసుకోవడమే కాక అచ్చం తనలాంటి స్థితిలో ఉన్న ఇతర వ్యాపారస్థులకు ఇదే పరిష్కారం అని కమ్యూనికేట్ చేస్తున్నాడు. పురుగుల మందు తాగి చనిపోయిన రైతు ఇక వేరే మార్గంలేదని తోటి రైతులతో కమ్యూనికేట్ చేస్తున్నాడు. అంటే ఒక ఆత్మహత్య అచ్చం అలాంటి కండీషన్లోనే ఉండే ఇతరులకు, సులువుగా ప్రభావితం కాగలిగినటువంటి వారికి కమ్యూనికేట్ అయిందంటే ఆ ఇతరులు కూడా దానిని ఇమిటేట్ చేసే అవకాశాన్ని పెంచేస్తుంది. ఇప్పుడు మీడియా, సోషల్ మీడియా ఏం చేస్తున్నాయంటే ఈ కమ్యూనికేషన్ ని చాలా సులభంగా చాలా ఎక్కువ మందికి చాలా తక్కువ సమయంలో అందజేస్తున్నాయి.

నిజంగా ఆత్మహత్యలను ఆపాలనుకునే సమాజాన్ని తయిరు చేయాలనుకుంటే ప్రజలలో చైతన్యం పలువిధాలుగా తీసుకుని రాగలగడం ఒక్కటే మార్గం. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం ప్రతీ మిలియన్ జనాభాకి 60 సైకియాట్రిస్టుల అవసరం ఉంటే మనదేశంలో ముగ్గురు మాత్రమే ఉన్నారనే ఈ ఒక్క వాస్తవం మనదేశం మానసిక పునరుత్తేజానికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో చెబుతోంది. అంతేకాక మన సమాజం ఆత్మహత్య అనేది సామాజిక మూలాలున్న వ్యక్తిగత అంశమనే విషయంగా గుర్తించడానికి దానిచుట్టూ అనేక అపోహలూ ఉండిపోవడం అడ్డంకి. కాబట్టి సోషియాలజిస్టుల పాత్ర పెరగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రాబోయే సామాజిక ఆర్థిక కుదుపుల సమయాలను సోషియాలజిస్టులు ముందుగానే గుర్తించి సైకాలజిస్టులకు సమాచారం ఈయగలిగితే పెరగనున్న ఆత్మహత్యలను ఆపేందుకు ఒక అవకాశం కలుగుతుంది. స్టూడెంట్స్ ఆత్మహత్యల విషయంలో మనదేశం ప్రథమ స్థానంలో ఉన్న సందర్భంలో సమాజంలోని వివిధ నిపుణుల మధ్యన సహకారం తప్పనిసరి కావలసిన తరుణం ఆసన్నమైంది. మీడియా పాత్ర కేవలం ఇబ్బడిముబ్బడిగా ఆత్మహత్య విషయాలను పాపులర్ వైరల్ చేయదగిన అంశాలలాగా పరిగణించకుండా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చే దిశగా ఉండకపోతే రాబోయే విపత్తును మనం సంపూర్ణంగా ఎదుర్కోలేం.

# సీఎం సార్! మా కుటుంబాన్ని ఆదుకోండి

- సెల్ఫీ వీడియోలో తన గోడు వెల్లిబుచ్చుకున్న మృతుడు రమేష్
- అప్పులోల్ల ఒత్తిడిలు తాళ్లలేక టీవర్ రమేష్ ఆత్మహత్య



**మెదక్ ప్రతినిది, జులై 19(సిరి న్యూస్):** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక నమ్మినవారే మోసం చేయడంతో చివరికి మరణమే శరణ్యమనుకొని మెదక్ పట్టణానికి చెందిన కాముని రమేష్ (54) అనే ఉపాధ్యాయుడు శనివారం నాడు మేడ్చల్ లో ఓ లాడ్జింగ్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడటంతోపాటు తనమరణానికి గల కారణాలు సెల్ఫీ వీడియోలో చిత్రీకరించి తన స్నేహితులకు, బంధువులకు పంపించా రు. మృతుడు రమేష్ కు భార్య మాధవి, ఇద్దరు కుమారు ఉన్నారు. రమేష్ కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు రమేష్ ఒక ఉపాధ్యాయ సంఘానికి మెదక్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగాడు. ప్రస్తుతం హవేళిఘనపూర్ మండల పరిదిలోని సర్దన గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి ఒక్కరితో ఎంతో ప్రేమపూర్వకంగా, అందరితో ఆత్మీయంగా ఉండేవారన్నారు. రమేష్ మరణానికి గల కారణాలను వెల్లడిస్తూ గత కొంతకాలం క్రితం వ్యాపార నిమిత్తం నమ్మకస్తులైన కొందరు వ్యక్తుల వద్ద అప్పుతీసుకొచ్చి వ్యాపారం తోపాటు చిట్టీలు కూడా నిర్వహించేవాడు. చిట్టీలలో చాలా మంది మోసం చేయడం, వ్యాపారం సరిగ్గా నిర్వహణ జరగకపోవడంతో దాదాపు పదికోట్లకుపైగా అప్పులపాలయ్యాడు. దీంతో తన నిర్మాణంలో ఉన్న ఇంటితోపాటు భార్య నగలు, ఇతర ఆస్తులను అమ్మి అందరికి చెల్లించాడు. అయితే కొందరు మిత్రులు మిత్ర ద్రోహానికి పాల్పడి గతంలో వారివద్ద ఉన్న ప్రాంసరీ నోట్లు, చెక్కులతో తనను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు ఇంకా కావాలని ఇబ్బందులకు గురిచేశారని సెల్ఫీ వీడియోలో వాపోయారు. ముఖ్యంగా వట్టం సంగమేశ్వర్, బీమరి రాములు, పబ్బ బార్గవ్, పబ్బ కిరణ్, మహిపాల్ రెడ్డి మొదలగువారు చెక్ బౌన్స్ కేసులు వేస్తూ విపరీతంగా వేదింపులకు గురిచేశారని మరణవాంగ్మూళంలో పేర్కొన్నారు. తాను వీడియోలో పేర్కొన్న వారి కారణంగానే తాను తన భార్యపిల్లలు రోడ్డు మీదకు వచ్చామని రోదిస్తూ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావులతోపాటు పట్టణ ప్రముఖులు చంద్రపాల్, మల్లిఖార్జున్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డిలు తన మరణానికి కారకులైన వారిని శిక్షించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు. తాను ఎవ్వరికి కూడా ఒక్క రూపాయి బాకీ లేనని ఇప్పటికే కట్టాల్సిన పూర్తి బాకీలు మొత్తం వడ్డీతో సహా చెల్లించానని అయినా పైన పేర్కొన్న వ్యక్తులు వారి వద్దగల పాత ప్రాంసరీనోట్లు, చెక్కులతో బ్లాక్ మెయిల్ చేస్తూ ఇంకా డబ్బులు కావాలని ఒత్తిడి తీసుకువస్తూ తనను తీవ్ర మనోవేదనకు గురిచేయడంతో వల్ల వారి వేదన భరించలేకే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని సెల్ఫీ వీడియో తీసి తన చిన్ననాటి మిత్రులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు చేరవేశాడు. కాముని రమేష్ మరణంతో ఉపాధ్యాయ సంఘాలు మెదక్ పట్టణంలోని పలువురు రాజకీయ నాయకులు సంఘ సేవకులు, స్నేహితు లు, సన్నిహితులు మనోవేధనకు గురై తన కుటుంబానికి అండగా నిలిచారు.



# పెండింగ్ కేసులు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

**సిద్దిపేట ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్)** పెండింగ్లో ఉన్న క్రిమినల్ సివిల్ కేసులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కోర్టు కాంప్లెక్స్ డిస్టిక్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి తెలిపారు. శనివారం జిల్లా కోర్టు కాంప్లెక్స్లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, పిఆర్ఎల్ జూనియర్ సివిల్ జడ్జి(హుస్నాబాద్) రేవతి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ అనురాధ, పబ్లిక్ ప్రాసిక్యూషన్ లాయర్లు తదితరులతో కలిసి జిల్లాలో సివిల్ , క్రిమినల్ కేసుల పెండింగ్ పైన చర్చించారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులు పూర్తి చేయాలన్నారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కార విషయంలో వేగం పెంచి, రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కారం లో మన జిల్లా ముందు వరసలో ఉండే విదంగా న్యాయ, పోలీస్ అధికారులు పనిచేయాలని, అధికారులు సమన్వయంతో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని ఆదేశించారు.






# ఘనంగా బోనాలు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (సిరి న్యూస్) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, సంగారెడ్డి సంస్కృతిక విభాగం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శనివారం బోనాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.అరుణాబాయి మాట్లాడుతూ బోనాలు సంబరాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని, తరతమ భేదాలు, ధనిక బీద తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ఆషాఢమాసంలో జరుపుకునే పండుగ అని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కళాశాల అభివృద్ధి చెందాలని అమ్మవారికి మొక్కారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. వరలక్ష్మి, డా. గీతాశ్రీ, నవ్య, సుప్రభా, రాజేష్ కుమార్, వినోద, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు..



- దశాబ్ద కాలంగా ఎంతో ప్రగతి సాధించాం
- సాంకేతికతలో పోటీ పడుతున్నాం
- ఐఐటీహెచ్ లో దేశం గర్వించదగ్గ ఇంజనీర్లను తయారు
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- 14వ ఐఐటిహెచ్ స్నాతకోత్సవంలో డిగ్రీలు అందజేసిన మంత్రి

# విజన్ 2047

## ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్ ఖాయం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 19 (సిరి న్యూస్) :** దేశం గర్వించదగ్గ ఇంజనీర్లను ఐఐటి హైదరాబాద్ అందిస్తుందని, విజన్ 2047 గా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. శనివారం ఆయన సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంపై వ్యక్తిగత ఆలోచనలను పంచుకుంటూనే పట్టభద్రులైన విద్యార్థులకు, అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సాంకేతిక పరివర్తన పురోగతిలో, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్ మిషన్‌లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని, గత దశాబ్ద కాలంగా ఎంతో ప్రగతిని సాధించామని తెలిపారు. నేటి గ్రాడ్యుయేట్లు గొప్ప అనిశ్చితి ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నారని, గత దశాబ్దంలో నిర్మించిన బలమైన పునాది మద్దతుతో అపారమైన అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు. విజన్ 2047గా కేంద్రం ముందుకు సాగుతుందని.. ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలకు మునుముందు నాంది పలకబోతున్నామన్నారు. భారత దేశం యొక్క సాంకేతిక పరివర్తన పురోగతిని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, సెమీకండక్టర్ మిషన్‌లో ఎంతో ప్రగతి సాధిస్తున్నామని తెలిపారు. 60 సంవత్సరాల ఆకాంక్ష తర్వాత భారతదేశం చివరకు 2025 లో తన మొదటి వాణిజ్యస్థాయి చిప్‌ను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆరు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని, ప్రధాన డిజైన్, ప్రతిభ అభివృద్ధి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా, విద్యార్థులు రూపొందించిన 20 సెమీకండక్టర్ చిప్‌లలో 8 వరకు ఐఐటీ హైదరాబాద్ నుండి ఇప్పటికే విజయవంతంగా టేప్ చేయబడ్డాయని అన్నారు. ఏఐ మిషన్ కింద దేశం సాధించిన పురోగతులను మంత్రి వివరించారు. టెలికాం స్వావలంబనలో సాధించిన పురోగతిని వివరించారు, భారతదేశం కేవలం మూడున్నరేళ్ళలో 5జీకి అప్‌గ్రేడ్ చేయగల దాని సొంత 4జీ స్టాక్‌ను అభివృద్ధి చేసిందని ఆయన పేర్కొన్నారు. రైల్వే ఆధునీకరణ, స్వదేశీ ఆవిష్కరణల గురించి ముఖ్యంగా హైదరాబాద్‌లో అభివృద్ధి చేయబడిన, ప్రస్తుతం రైలు నెట్‌వర్క్‌లో అమలు చేయబడుతున్న భారతదేశ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ కవాచ్‌ను ఆయన హైలైట్ చేశారు. 2047 నాటికి భారతదేశాన్ని తిరిగి రెండు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నడిపించాలని నేటి యువతకు పిలుపునిచ్చారు. ఐఐటి హైదరాబాద్ సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత, సీవైఐఈఎన్టీ వ్యవస్థాపక ఛైర్మన్, ఐఐటీ హైదరాబాద్ గవర్నర్ల బోర్డు ఛైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డితో కలిసి మంత్రి అశ్విని వైష్ణవ్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్.మూర్తి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జూలై 19 (సిరి న్యూస్) :** పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన నారాయణఖేడ్ నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. హాజరై మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడనికి యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలే ప్రాథన పాత్ర పోషించారని వారి కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకులకు యువతకు మొదటి ప్రాధాన్యత నిస్తామని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుల్ల పనిచేసి పార్టీని మరింత బలపరచాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేద ప్రజలకు అందిస్తున్న పాలు సంక్షేమ పథకాలను గ్రామలలోని అట్టడుగు వర్గాల్లోనున్న ప్రజల్లోకి తీసుకపోవాలని అది యువత వల్లే అవుతుందని ఆయన యూత్ ని కోరారు.పార్టీ కోసం ఛాయాశక్తుల కృషి చేసిన నాయకులను కార్యకర్తలను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని వారిని గుండెల్లో పెట్టి చూసుకుంటామని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం కోసం యూత్ కి సరైన న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ఖేడ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ద రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బోనాల పండుగ



**నారాయణఖేడ్ జూలై 19 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యమైన బోనాల పండుగను నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్లో శనివారం విద్యార్థులు, టీచర్లు కలిసి అట్టహాసంగా నిర్వహించారు. పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, హిందూ సనాతన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నపిల్లలకు తెలియజేసేలా స్కూల్ విద్యార్థులకు అమ్మవారి సాంప్రదాయ దుస్తులను ధరించి వేపాకులతో మట్టి కుండలో బోనం వండి నైవేద్యం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు

# దరఖాస్తు చేసుకోండి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి



**సదాశివపేట. జులై 19. (సిరి న్యూస్) :** సదావపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకులుగా బోధన కొరకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి, కంప్యూటర్ సైన్స్-1, ఇంగ్లీష్-1, కామర్స్-1, పొలిటికల్ సైన్స్-1, రసాయనశాస్త్రం- 1, జువాలజీ-1, పై సబ్జెక్టులలో బోధన కొరకు పి జి-నెట్/సెట్/పిహెచ్.డి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బంగ్లా భారతి తెలపడం జరిగింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ: 22/07/2025 మంగళవారం రోజు సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో ఇవ్వగలరని తెలియజేశారు. అతిథి అధ్యాపకులుగా దరఖాస్తులు కళాశాలలో ఇచ్చినటువంటి వారు 23/07/2025 రోజున తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డెమో మరియు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి రావాలని సూచించడం జరిగింది.

# నియోజకవర్గ అభివృద్ధిపై పట్టింపేది

- బీఆర్ఎస్ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ జూలై 19 (సిరి న్యూస్) :** నియోజకవర్గంలో అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఇటీవల నియోజకవర్గాన్ని సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ జటోత్ హుస్సేన్ నాయక్, వీరిపైన అసహన వ్యక్తం చేశారని ఆయన గుర్తు చేశారు. గతంలో మంజూరైన పనులను ఈ ప్రభుత్వంలో ఉన్న పాలకులు చేయలేకపోతున్నారని వారికి చేతనైతే ఆ పనులను చేసి చూపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ సర్పంచ్ లు వెంకటేశం, రాజు నాయకులు సంజీవ్,రవీందర్ యువత అధ్యక్షులు మచ్చేందర్, జ్ఞానేశ్వర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల పనితీరు భేష్

- సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ పని తీరు బాగుంది
- పోలీసు స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలి
- రికార్డ్స్ మెంటేనెన్స్ చేయాలి
- సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్
- పట్టణ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 19 (సిరి న్యూస్):** వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ సందర్శించారు. పట్టణ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది పరేడ్‌ను పర్యావేక్షించి, స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ లోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ.. ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1-5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెందిగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాని, అదేవిధంగా డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు. సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవోచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సిసి విజయ్ పవార్ ఉన్నారు.



## ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా
- కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ టౌన్, జులై 19 (సిరి న్యూస్):** చరిత్రలో నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. హవేలి ఘనపూర్ మండలంలో రైతు వేదికలో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నడుస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఎంతోమంది నిరుపేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి రేషన్ కార్డులను పంపిణి చేసి మనస్త్యార్యాన్ని అందించాలని ఈ నెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. రేషన్ కార్డ్ పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొందని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్దిదారులు తిరుగుతూ ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడగానే, ప్రజాపాలన లో, మీ సేవ లో అలాగే నేరుగా అధికారులకు రేషన్ కార్డు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల విచారణ అనంతరం అర్హులైన వారికి పంపిణి చేస్తున్నామన్నారు. పేదల కోసం వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పేద వాళ్ళు కూడా కడుపు నిండా అన్నం తినాలని ఆహార భద్రత కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు. ఇది చరిత్ర లో మిగిలిపోయే నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సింధు రేణుక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అలసత్వం వద్దు

- ఆరోగ్యం బాగుంటేనే విధులు సక్రమంగా నిర్వర్తిస్తాం
- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట టౌన్, జులై 18 (సిరి న్యూస్)** ఆరోగ్యం బాగుంటేనే విధులు సక్రమంగా నిర్వర్తిస్తామని, ఆరోగ్యానికి మించిన భాగ్యం మరొకటి లేదని పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. పోలీసు కమిషనర్ కార్యాలయ ఆవరణలో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శనివారం డెంటల్, కంటి ఉచిత మెడికల్ క్యాంప్ ను సిద్దిపేట పట్టణంలో ఉన్న రామ స్మైల్ కేర్ డెంటల్ హాస్పిటల్ సిద్దిపేట, అగర్వాల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోక తప్పదన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని, వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని, మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉంటుందని జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు, కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని, ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది, కుటుంబ సభ్యులు 312 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.






## బీజేపీ, కాంగ్రెస్ లే బీసీల వెనుకబాటుకు కారణం

- బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం

**హత్నూర, జులై 19,(సిరి న్యూస్) :** దేశం లో బీసీ ల వెనుకబాటు తనానికి కారణం బీజేపీ కాంగ్రెస్ పార్టీ లే కారణం అని బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నాడు. నర్సాపూర్ నియోజక పరిధిలోని హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం లో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశాడు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు దేశం లో రాజ్యాంగం అమలు అయిన నుండి బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకపోవడానికి కాంగ్రెస్ ,బీజేపీ లే కరణం, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో ఆర్టికల్ 340 ద్వారా బీసీ లకు చట్టభద్ధ రిజర్వేషన్ లు కల్పించినా కూడా కాంగ్రెస్ అమలు చేయకపోతే బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ పోరాటం వలన మండల్ కమీషన్ అమలు అయిందని అన్నాడు. బీసీ లు అభివృద్ధి చెందకుండా కాంగ్రెస్, బీజేపీ లు కుట్ర చేస్తు , దేశం లో అధికారం లో ఉన్న బీజేపీ రాజ్యాంగం రద్దు చేయడానికి కుట్ర చేస్తూ, రాష్ట్రం లో రేవంత్ రెడ్డి సర్కార్ సాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా గా మారి ప్రజా పాలన ను విమర్శించిందని అన్నాడు. ఈ సమావేశం లో ఇతర పార్టీ ల నుండి పెద్ద సంఖ్య లో బీఎస్పీ లో చేరి నిషాని రామచంద్రం చేతుల మీదుగా కండువ వేసుకున్నారు. ఈ సమావేశం కి అసెంబ్లీ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్ సభధ్యక్షత వహించగా రాష్ట్ర ఈసీ మెంబెర్ కుతాడి నర్సిములు, జిల్లా అధ్యక్షులు నాగునూరి స్వామి దాస్, జిల్లా ఉపాధ్యక్షులు సారా రవి గౌడ్, నర్సాపూర్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిజం.. సామాజిక బాధ్యత

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్)** : జర్నలిజం అనేది ఒక సామాజిక బాధ్యత అని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధియే మీడియా అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి అన్నారు. విపంచి కళా వేదిక లో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సిద్దిపే ట జిల్లా జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందరికీ అందేలా కృషి చేస్తామని.. అదేవిధంగా మీడియా పక్షాన తమ వంతు సహకారం అందించాలని కోరారు. జర్నలిజం వృత్తిగా కాకుండా అది ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక యుగంలో జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. నైతిక నియమావళి, మీడియా చట్టాలు అనే అంశంపై ప్రసంగించారు. వాస్తవాలు ప్రజా ప్రయోజనం జరిగితే తప్ప బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు రాజ్యాంగ సభ్యులు ఆశించారో అదే భావన తో జర్నలిస్టులు పని చేయాలన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుందని, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువకు మరమ్మత్తు

- పక్కనే ఉన్న చెత్తను పట్టించుకోని అధికారులు
- పట్టణ ఐదవ వార్డ్ లోని దుస్థితి

**సిద్దిపేట టౌన్, జులై 18 (సిరి న్యూస్)** కోమటి చెరువు వద్ద నయారా పెట్రోల్ బంక్ పక్కన మురికి కాలువ మూసుకుపోవడం వలన వర్షపు నీరు రోడ్డు మీదికి వచ్చి ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, మూసుకుపోయిన మురికి కాలువను తిరిగి నిర్మించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఐదవ వార్డులో అన్నగోని వినోద్ గౌడ్,మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఇదివరకే మురికి కాలువ వలన ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నీరు నిలిచిపోయి అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని అధికారులు దృష్టికి తీసుకువచ్చినట్లు కౌన్సిలర్ కమిషనర్ కి తెలిపారు. మూసుకుపోయిన మురికి కాలువను మరల నిర్మించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామ ని కమిషనర్ హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉంటే ఆ పక్కనే ఉన్న కాళీ ప్రదేశంలో విపరీతంగా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో పేరుకుపో యి అసహ్యంగా ఆ ప్రాంతం కనిపిస్తుంది. ఇదివరకు అక్కడ చెత్త వేసిన వారికి జరిమానా కూడా విధించారు. అయినా కూడా ప్రధాన రహ దారి పక్కనే ఉండటంతో వచ్చి పోయే వారు ద్విచక్ర వాహనంపై వచ్చి చెత్తను పారవేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి,ఈ సమస్యను పరిష్కరించాలని స్థాని కులు కోరుతున్నారు.



# రైతులకు పథకాలు అందాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట కలెక్టరేట్,జూలై 18 (సిరి న్యూస్)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు రైతులకు సంపూర్ణంగా అందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. శనివారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని సౌలభ్యాలు అందించేందుకు ఒక ప్రణాళిక ప్రకారం పని చెయ్యాలని,జిల్లాలో పర్టీలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి,ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలిపి,ప్రేరణ కల్పించాలని,గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలన్నారు. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను, ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షీంచేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శాఖ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రలతో కాలయాపన తగదు



- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం

**సిద్దిపేట రూరల్,జూలై 18 (సిరి న్యూస్)** బిఆర్ఎస్ నాయకులు పాదయాత్రల పేరుతో ప్రజల వద్దకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం మాజీ సర్పంచ్ కిష్టయ్య సీనియర్ నాయకులు,చెన్నె భూపాల్ గౌడ్ విమర్శించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం ఆయిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే బిటి రోడ్లకు నిధులు మంజూరైనా, సంవత్సరాలు గడిచినా, పనులు మాత్రం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పూర్తి కాలేదని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తప్ప, బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రోడ్డు పనుల విషయంపై మంత్రి దృష్టికి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు పనులు పూర్తయ్యాలా చూస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి,హర్షద్, మద్దెల సుదర్శన్,వజ్జపల్లి రాజు,మహేందర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అనతికాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం




- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్
- క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

**మెదక్ కలెక్టరేట్ జులై 19 (సిరి న్యూస్):** మెదక్ పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి గెలిచిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మెదక్ శివాజీ చౌక్ వద్ద బీజేపీ శ్రేణులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.నేషనల్ హైవే 765 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ టౌన్ వరకు 63 కి,మీ రోడ్డు విస్తరణ,మెదక్ బైపాస్ రోడ్డు నిర్మాణం 7 కిలోమీటర్లకు ఎంపీ గా గెలిచిన ఎడాది కాలంలోనే రోడ్లు విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎంపీ గారికే దక్కిందన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలో అనేక సోలర్ లైట్లు ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులు మంజూరు చేయించారన్నారు. చేగుంట అక్కన్నపేట్ రైల్వే బ్రిడ్జిలు నిర్మించి,మెదక్ జిల్లా లో రైల్వే స్టేషన్ తో పాటు తూప్రాన్ మండలలో పోస్ట్ ఆఫీస్ ప్రారంభం చేసారని తెలిపారు. ఎంపీ గా గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేయించినందుకుగాను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి మరియు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి MLN రెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ కిసాన్ మోర్చా ఏసి రెడ్డి ఓబీసీ మోర్చా శివ జిల్లా నాయకులు రంజిత్, లోకేష్, రమేష్, కల్కి నాగరాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ మండల అధ్యక్షులు వీణ, శ్రీనివాస్ మండల నాయకులు రాము, విటలేష్, మధు, శ్రీనివాస్, భాను, రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు



**మెదక్ టౌన్, జులై 19 (సిరి న్యూస్) :** అర్హులైన అబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శనివారం ఎంపిడిఓ ఆవరణలో హౌజింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌజ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని గుర్తుచేశారు.గుడిసె లేని తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడమే ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మెదక్ నియోజకవర్గం లోని పేదలందరికి విడుతల వారీగా ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. రేవంత్ సర్కార్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. రైతులందరికి ఏకకాలంలో రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందజేశామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే యాభై వేల పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ నేతలు మధుసుదన్, బొజ్జ పవన్, సమీ, కొండ శ్రీను, ఉమర్, అవారి శేఖర్, బుడ్డ రాజు హౌజింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట జులై 19 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో 6వ వార్డ్ కు చెందిన కోనాపురం రాములు అనే పేద వృద్ధుడు గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్నటువంటి ప్రముఖ సంఘ సేవకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ కార్యకర్త పుట్టి సందీప్ తన తల్లి కీర్తిశేషులు అయిన పుట్టి బాలమని జ్ఞాపకార్థంగా వారి కుటుంబాన్ని పరామర్శించి వాళ్ళ దీనస్థితిని చూసి అతను చలించి పోవడం జరిగింది. ఈ సంఘటనపై తక్షణమే స్పందిస్తూ కోనాపురం రాములు వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా ఐదు వేల రూపాయలు అందించడం జరిగింది. ఆ యొక్క కుటుంబానికి తాను ఎల్లవేళలా సాయాన్ని చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సందీప్ తో పాటు రజక సంఘ పెద్దలు మరియు ఆరో వార్డు యువ నాయకులు అయినటువంటి కొండాపురం మల్లేశం, లింగం, పరుపుగల్లా రాజయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా తెలంగాణ బోనాల పండుగ



**చిన్నశంకరంపేట జూలై 19 (సిరి న్యూస్):** మండలంలోని చందాపూర్, భాగీర్తిపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అధికార పండుగ అయిన ఆషాడంలో జరుపుకునే బోనాల పండుగను విద్యార్థులు బోనాలు పోతరాజుల విన్యాసాలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి ఉపాధ్యాయులు తోటవ్వ, చంద్రశేఖర్, లక్ష్మి, అంగన్వాడీ టీచర్ స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో నాలుగు జీవాలు మృతి



**ఆందోల్ జూలై 19 (సిరి న్యూస్):** అందోల్ మండల్ అల్మెపేట్ గ్రామంలో కుమ్మరి రైతు సత్యనారాయణ గొర్రెలు మేపుతుండగా ప్రమాదవశతు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే గొర్రెలు మేకలు మృతి చెందాయి గొర్రెలు మేకులు మేపుకుంటూ ఉపాధి పొందుతున్నాడు అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగలడంతో 60వేల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ ఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం పొందేటట్టు పై అధికారులకు తెలియజేస్తానన్నారు.

# ప్రమాదకరమైన వాగులపై భారీకెడ్లు ఏర్పాటు



**ఝరాసంగం జులై 19 (సిరి న్యూస్):** మండలంలో శుక్రవారం కురిసిన వర్షాలకు ప్యాలవరం వాగు, ఎల్గోయి, రేజింతల్ గ్రామ శివారులోని మామిడి వాగులు ఉధృతంగా ప్రవహించింది. శనివారం ఉదయం స్థానిక ఎంపీడీవో మంజుల, తహసిల్దార్ తిరుమల రావు స్థానిక ఎస్.ఐ నరేష్‌లు అక్కడికి వెళ్లి భారీకెడ్లు ఏర్పాటు చేశారు. వాగు ఉదృతంగా ప్రవహించే సమయంలో ఎవరు కూడా వాగు దాటరాదన్నారు.

కొండాపూర్ మండల్ మల్కాపూర్ కిష్టయా గూడెం లో రేణుక ఎల్లమ్మ బోనాల పండగ నీరడి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది మాజీ ఎంపిటీసీ శ్రీనివాస్ గౌడ్, జోన్నగారి ప్రవీణ్, మోహన్, ప్రవీణ్, ఆగమయ్య,నారాయణ, శ్రవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.. **కొండాపూర్ (సిరి న్యూస్) :**







# చైతన్యవంతంగా మాక్ పోలింగ్

- చైతన్య భారతి హైస్కూల్లో మాక్ పోలింగ్ నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈ ఓ రామవత్ శంకర్

**మెదక్ కలెక్టరేట్ జులై 19 (సిరి న్యూస్):** స్థానిక చైతన్య భారతి హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు ప్రతి మూడవ శనివారం నిర్వహించబడు ఇన్నోవేటి కార్యక్రమంలో భాగంగా మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ మండల విద్యాధికారి రామావత్ శంకర్ పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు ఈ యొక్క పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించడం హర్షనీయమని, పిల్లలకు భారత ఎన్నికల సంఘం,ఎన్నికల నియమావళి, ఓటింగ్ వేసే ప్రక్రియ, అనే అంశాలపై నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కార్యక్రమం నిర్వహించడం మంచి తరుణం. పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నానని ఎంఈఓ తెలిపారు, గ్రామస్థాయి సర్పంచ్ నుండి భారత దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి వరకు ఓటు ద్వారా నే ఎన్నుకోవాలి. అది కేవలం ఎన్నిక ద్వారానే సాధ్యపడుతుందని, పిల్లలలో ఇప్పటినుండే ఓటింగ్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ పాఠశాల విద్యార్థులను చైతన్య పరచడం పట్ల మరియు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు . విద్యార్థుల లోపల మొదటి నుండి భారతీయ పౌరునికి ఉండాల్సిన లక్షణాలు ఎన్నికల విధానం భారత ఎన్నికల నియమావళి ప్రకారం ఏ ఉన్నత పదవిని అధిరోహించాలన్న ఎన్నికల ద్వారానే అని ఈ అవగాహన ద్వారా ఉపయోగపడుతుందని తెలిపారు,ప్రతి భారతీయ పౌరుడికి ఎన్నిక విధానం అనేది చాలా ముఖ్యమని తెలిపారు, కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్,ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్,నవనీత ,రమాదేవి, ఫర్హీన్, మోహన్, సిద్ధు,తదితరులు పాల్గొన్నారు

# సోమవారం ప్రజావాణి రద్దు



**మెదక్ కలెక్టరేట్ జులై 19 (సిరి న్యూస్):** జులై 21న బోనాల పండుగ సెలవు దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి 21 సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ప్రజలందరు సహకరించాలన్నారు..

# 24,25న పాటశాలలో ఆడిట్

సిరి కథనానికి స్పందించిన అధికారులు



**రామాయంపేట జూలై 19 (సిరి న్యూస్) :** సిరి పత్రికలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో నష్టపోయాం అనే కథనానికి స్పందన లభించింది. మెదక్ జిల్లాలో 2024 _25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, కేజీబీవీ ఆదర్శ పాఠశాలల నిధులపై ఈనెల 24, 25 తేదీలలో ఆడిట్ నిర్వహించనున్నట్లు డి ఈ ఓ రాధా కిషన్ తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి నిధికి సంబంధించిన యూసీ లు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. నిధులు వినియోగంపై పూర్తి పారదర్శకత ఉండేవిధంగా చేస్తామని ఆయన తెలిపారు.

# నూతన ఎస్ఐగా బీమరి సృజన బాధ్యతలు స్వీకరణ



**నార్సింగి, జూలై 19 (సిరి న్యూస్) :** ట్రైనింగ్ ఎస్ఐ గా ఉన్న బీమరి సృజన ను తొలి పోస్టింగ్ లో నార్సింగి స్టేషన్ కేటాయిస్తూ ఈ నెల 17 న జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ ను వీఆర్ మెదక్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సహించేది లేదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు, నాయకులు శాంతి భద్రత కోసం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. పాత ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ బదిలీ పై వెళుతున్న సందర్భంగా బీజేపీ నార్సింగి శాఖ

- చట్ట విరుద్ధ చర్యలు సహించేది లేదు

తరపున పార్టీ నాయకులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ మండలంలో విధుల నిర్వహణ లో సహకారం అందించిన మండల ప్రజలకు, నాయకులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.



# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**మెదక్ టౌన్, జూలై 19 (సిరి న్యూస్)** :మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేసిన మెదక్ ఆర్డీవో రమాదేవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి మండల రెవెన్యూ సిబ్బందికి సూచించారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తుల పనులను సమీక్షించి,రైతులకు నోటీసులు జారీ చేయడం,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూ రేణుక,మండల సర్వేయర్ రమేష్,సంతోష్, ప్రణయ్,నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పందెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్



**వెల్దుర్తి జులై 19 (సిరి న్యూస్) :** శనివారం నాడు మెదక్ ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అరువై మీటర్ల పరుగు పందెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో, తొమ్మిది వ తరగతి విద్యార్థిని సదాల లిఖిత జిల్లాలో మొదటి స్థానం నిలబడి గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాధా కిషన్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ముందు ముందు మంచి స్థానానికి ఎదగాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య అభినందించారు. అలాగే దీనికి ఇన్చార్జి గా ఉన్న యస్. శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ కు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా బోనాలు



**రామయంపేట జూలై 19 (సిరి న్యూస్):** స్థానిక మంజీరా విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించడం జరిగింది .ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో బోనాల పండుగను నిర్వహించుకుంటాం. బోనాలు అమ్మవారిని పూజించే హిందువుల పండుగ హైదరాబాద్ సికింద్రాబాద్ తెలంగాణ ప్రాంతంలో జరుపుకునే పండగ బోనం అనగా భోజనం పదం యొక్క వికృతి. బోనం దేవికి సమర్పించే నైవేద్యం. పరమాన్నం ,పెరుగు బెల్లం ,ఉల్లిపాయలు, కళ్ళు ,రాగి ,లేదా మట్టి కుండలతో స్త్రీలు తమ తలపై పెట్టుకుని డప్పు చప్పులతో దేవి గుడికి వెళ్తారు . కుండలకు పసుపు కుంకుమలతో , దీపాలతో, వేపాకు రెమ్మలతో చక్కగా అలంకరించి పైన దీపం నుంచి మైసమ్మ, పోచమ్మ ,ఎల్లమ్మ, పెద్దమ్మ ,అంకాలమ్మ, పోలేరమ్మ ,మారెమ్మ, దేవీగుడికు వెళ్లి దేదీప్యమంగా అలంకరించి బోనాలను సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం జరుగుతుంది. దుష్టశక్తులను పాల ద్రోలడానికి ఆలయ ప్రాంగణంలో బలిని కూడా ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది .మహిళలు బోనాలు ఎత్తుకున్నప్పుడు దేవి ఆవహిస్తుంది అనేది ఒక విశ్వాసము. పూనకం వచ్చి భవిష్యత్తు వానిని పలుకుతారనేది నమ్మకం .గోల్కొండ కోటలో మొదలై లష్కర్ బోనాలుగా పిలువబడే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం ఇలా ఊరూ వాడా తెలంగాణ ప్రాంతమంతా సంబరంగా ఉత్సాహంగా జరుపుకునేటటువంటి పండగ బోనాల పండుగ ఇదే కాకుండా దేవి అమ్మవారి సోదరుడైన పోతరాజు బలశాలిగా ఒంటికి పసుపు నుదుట కుంకుమ నోట్లో నిమ్మకాయలు పలహారం బండి ముందు ఉండి భక్త సమూహానికి రక్షకుడిగా ఉంటాడు. ఈ విధంగా ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నాం . శ్రీకృతి రంగమెక్కి పిల్లలందరూ సరిగా చదువుకోవాలని కచ్చితంగా పదవ తరగతిలో మంజీరా విద్యార్థులే డిస్టిక్ ర్యాంకు సాధిస్తారని భవిష్యవాణి పలికింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ అనిల్ శ్రీశైలం మౌనిక మీనా శ్రీనిత తదితరులు పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట.. జూలై 19 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట కేంద్రంలో శనివారం నాడు మండల బిఆర్ఎస్ ఆఫీస్ లో నిర్వహించిన కార్యక్రమంలో. పేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు కలిసి అంకితభావంతో పనిచేసే విజయం మనకే వరిస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.మాజీ ఎంపిటిసి దత్తు. బి ఆర్ ఎస్ నాయకులు సుభాష్ శంకర్ గౌడ్ నర్సింలు రవీందర్ విట్టల్ గౌడ్. కుమ్మరి శంకరయ్య కోణం అంజయ్య. యాకూబ్ సాయిలు రమేష్ రాములు లక్ష్మయ్య తదితరు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ సైబర్ నేరాలపై అవగాహన



**చిన్న శంకరంపేట్ జూలై 19 (సిరి న్యూస్) :** మండలంలోని సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శంకరంపేట్ మండల్ పోలీస్ శాఖ చేపట్టిన మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా మేలుకొలుపు పోలీస్ కళాబృందం వారు డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అవగాహన, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, మెదక్ జిల్లా ఎస్పీ ఆఫీస్ ఎస్సై రామచంద్రనాయక్, శంకరంపేట్ ఎస్ఐ నారాయణ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, అలాగే ఎస్పీ ఆఫీస్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్, అలాగే ఎస్పీ ఆఫీస్ కానిస్టేబుళ్లు ఇసాక్, జనార్ధన్ అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# విద్యాలయాల్లో మతప్రచార కార్యకలాపాలకు తావులేదు

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ టిచర్ లపై దాడులను సహించవద్దు
- ప్రొపెసర్ లక్ష్మీనారాయణ



**మెదక్ కలెక్టరేట్ జులై 19 (సిరి న్యూస్):** భారత రాజ్యాంగా భావజాలానికి విరుద్ధంగా ప్రభుత్వ విద్యాలయాలలో మత ప్రచార కార్యక్రమాలకు తావులేదని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి ఆర్గనైజింగ్ కార్యదర్శి,హైదరాబాదు విశ్వవిద్యాలయం పెసర్,కె.లక్ష్మీనారాయణ అన్నారు. బూర్గుపల్లి ఉన్నత పాఠశాలలో గిరిజన టిచర్ డాక్టర్ నరేందర్ నాయక్ పై దాడి చేసిన బిజెవైయం దుండగుల పై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని,పాఠశాలలోకి మనువాదుల చోరబాటును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత గిరిజన,బహుజన,మైనారిటీ సంఘాల అధ్వర్యంలో శనివారం నాడు మెదక్ టి ఎన్ జిఓ భవన్ లో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు లో ప్రొపెసర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పథకం ప్రకారం దళిత,గిరిజన,బహుజన,మైనారిటీలపై దాడులు పెరిగి పోతున్నాయన్నారు. డిఇఓ విచారణ చేయకుండా గిరిజన టిచర్ కు ఇచ్చిన నోటిస్ ఉ ప స ంహ రించుకొవాల న్నారు. జాతీయ విద్యావిధానం పేరుతో మనువాదన్ని అమలు చేస్తున్నారని అన్నారు.దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై. అశొక్ కుమార్ మాట్లాడుతూ నిజమాబాద్ జిల్లా కోటగిరి తెలుగు పండిట్ మల్లికార్జున్ పై,తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై,బూర్గుపల్లి నరెందర్ నాయక్ పై,యలాల్ సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు కాశీం బాయి పై దాడులు చేశారన్నారు. విద్యాలయాలలో ప్రార్ధన చేయడానికి కోడ్ ను జారి చేయాలన్నారు.పాఠశాలలో లౌకిక వాద వాతావరణాన్ని పెంపొందించాలన్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్ మాట్లాడుతూ హిందూస్తాన్ జై హింద్ అనే నినాదాలు రాజ్యాంగ వ్యతిరేకమైనదన్నారు.బహుజన టిచర్ లపై దాడులను ప్రతిఘటించాలి. అర్ ఎస్ ఎస్ మనుధర్మ రాజ్యాంగాన్ని తిరిగి బానిస సమాజాన్ని తీసుకరాబొతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ లు మనువాదుల దాడిని ప్రతిఘటించాలన్నారు.మనువాదాన్ని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు. ఈ సదస్సు లో సినియర్ దళిత నాయకులు రామస్వామి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అహ్మద్ ,జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాల అశోక్, నాయకులు పెంటన్న,యంఅర్పిఎస్ నాయకులు బాల్ రాజు ,సామెల్,లంబాడి హక్కుల పొరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొపాల్ నాయక్,డిబిఎఫ్ జిల్లా అధ్య క్షుడు దుబాషి సంజివ్, డిబిఎఫ్ జిల్లా కార్య దర్శి దయాసాగర్, మిల్లి అధ్యక్షుడు ఉమర్ ఖాన్, జావిద్ మౌలానా , డాక్టర్ సూఫి ఆలీ,వివిధ సంఘాల నాయకులు ప్రకాశ్ రాథొడ్,రాధాకృష్ణ, న్యాయవాది దివాకర్, ఇస్సాక్,అమ్జద్ అజ్మీరా స్వామి నాయక్ పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవ సేవా సంఘం సభ్యత నమోదు ప్రారంభం

- తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పిచర్ల కృష్ణ



**చేగుంట జూలై 19 (సిరి న్యూస్):** చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ వైష్ణవ సేవ సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పిచర్ల కృష్ణ ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీ వైష్ణవ సమాజం మైనార్టీలో పడిపోయిందని, ప్రభుత్వం ఆ దిశగా గమనిస్తూ, వైష్ణవులను మైనార్టీలో కలపాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, నాచారం దేవస్థానం పాలకమండలి సభ్యులు, బెల్లంకొండ జగన్నాథచార్యులు, వైద్య వాసుదేవచార్యులు, మరింగంటి ప్రసాదాచార్యులు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు మంజూరు


- నరేంద్ర మోడీ, రఘునందన్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం



**మెదక్ టౌన్, జూలై 19 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణానికి రింగ్ రోడ్, దుండిగల్ రింగ్ రోడ్డు నుండి మెదక్ పట్టణం వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేసినందున, భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావులకు పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ రాధామల్లేశం గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అభివృద్ధి చెందుతుంది అంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే అని గుర్తు చేశారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి ఏ ఒక్క పార్టీ కూడా చేయలేదన్నారు. గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్, ప్రస్తుత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దుండిగల్ రింగ్ రోడ్ నుంచి మెదక్ పట్టణం వరకు నాలుగు లైన్ల రోడ్డును, మెదక్ పట్టణానికి రింగ్ రోడ్ మంజూరు చేయించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను, పూర్తిగా కేంద్ర బడ్జెట్ తోనే చేపడతారని తెలిపారు. రోడ్లు అభివృద్ధి చెందడం ద్వారా మెదక్ నియోజకవర్గం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని, ప్రజలకు, కార్మికులకు, చిన్నచిన్న వ్యాపారస్తులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలో ఉన్నటువంటి రోడ్డు వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని నాలుగు లైన్లు రోడ్డును నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ ఎం ఎన్ రెడ్డి, మండల అధ్యక్షురాలు బెండ వీణ బిజెపి నాయకులు శివ, లోకేష్,రంజిత్ రెడ్డి, ఏసు రెడ్డి, రాము, విఠలేష్ పాల్గొన్నారు.

# భూ భారతి సమస్యలపై నేరుగా కార్యాలయంలో సంప్రదించండి

- చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్



**చేగుంట, జులై 19 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు భూభారతి చట్టం 2025, భూ భారతి రూల్స్ 2025 లోని( సెక్షన్ 4 (03), సెక్షన్ 8, కింద, భూభారతిలో సమస్యలపై అర్జీలు పెట్టుకున్న వ్యక్తులు, వారికి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందిన తొమ్మిది రోజుల లోపల, తమ దగ్గర ఉన్న ఆధారాలతో సహా, అఫిడవిట్ , నుజత చేస్తూ, పట్టా చేయు విషయం పైన గాని, పట్టా చేయుటకు అభ్యంతరము తెలుపుతూ, ఇతర ఏ రకమైన అభ్యంతరములు ఉన్నచో, రాతపూర్వకంగా రెవెన్యూ డివిజనల్ అధికారి, కార్యాలయంలో అందజేయవలసిందిగా తెలిపారు, నోటీసులు అందిన ఎవరైనా అర్జీదారులు, పై విషయంపై స్పందించలేని ఎడల తమ దగ్గర అందుబాటులో ఉన్న రికార్డులను అనుసరించి చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అర్జీదారులు భూ సమస్యలపై, పైరవికారులను, మధ్యవర్తులను, సంప్రదించకుండా, ఎలాంటి ప్రలోభాలకు, లోను కాకుండా రెవెన్యూ కార్యాలయంలో అధికారులను సంప్రదించవలసిందిగా, అవసరమైతే నేరుగా చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ను సంప్రదించగలరని తెలియజేశారు.

# కేంద్ర బృందం పర్యటన



**అల్లాదుర్గం. జులై 19 (సిరి న్యూస్) :** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే లో భాగంగా శనివారం కేంద్ర బృందం సభ్యులు మండలంలోని మందాపూర్ గ్రామంలో పర్యటించారు. సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు సుమలత ఆధ్వర్యంలో స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి పరిమాణాత్మక, గుణాత్మక అనే పరిశుద్ధ ప్రమాణాల ఆధారంగా సర్వే చేశారు. తడి పొడి చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్ అంశాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలు పాఠశాల ప్రాంగణం హెల్త్ సబ్ సెంటర్ మురికి కాలువలు షెడ్లను సందర్శించారు. కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, లింగప్ప ఎపిఓ సుధాకర్ కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- విద్యతో వివక్ష దూరం
- పదిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ అందజేత
- జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా




**కౌడిపల్లి జులై 19 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కౌడిపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి 500 పైగా మార్కులు సాధించిన 12 మంది కౌడిపల్లి విద్యార్థులకు సిల్వర్ మెడల్ లు గ్రామ ప్రముఖులు, పెద్దలు ,ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ .. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువులో పోటీ తత్వంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య బంగారు భవిష్యత్తుని ఇస్తుందన్నారు . పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమైనది అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి పుండరీకం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు 100% ఎఫెక్ట్ పెట్టి చదివితేనే అనుకున్నది సాధించగలమన్నారు ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని కల్పిస్తుందనీ చదువు మాత్రం విద్యార్థులు శ్రద్ధతో చదవాలన్నారు విద్యార్థులు చెడలవాట్లకు దూరంగా ఉండాలన్నారు విద్యతోనే వివక్షను దూరం చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన యువ నాయకులు శ్రీనివాస్ గుప్తను అందరు అభినందించి ,శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ గుప్తా ఉపాధ్యాయులను, అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాజిత్ హాలీ ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పుండరీకం గౌడ్ ,మోహన్ రెడ్డి గ్రామ పెద్దలు మాటూరు శాఖయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజరంపేట మల్లేశం, చంద్రం దుర్గ గౌడ్ , ,సత్యనారాయణ గౌడ్ మోతిలాల్ గౌడ్, మక్బుల్ ,దర్జీ చంద్రం వెంకటేశం, కుర్మ లక్ష్మణ్, నాన్న వెంకట్ గుప్తా, నాసర్ ఖాన్, గుడ్డంల వెంకటేశం, సంజీవ్ ,నరేందర్ ఎస్ఎంసి చైర్మన్ రాధిక, పూర్ణిమ, మాజీ చైర్మన్ లు,జగన్, మమత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే అంతే

- ఇండ్ల ముందుకు చేరుతున్నా వర్షపునీరు
- మురికి కాలువలు లేకపోవడంతో సమస్య



**రామయంపేట జూలై 19 (సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కొన్ని వార్డుల్లో మురికి కలవలేక కొద్దిపాటి వర్షం కురిసిన వర్షపు నీరు ఇండ్ల ముందు చేరడంతో పాటు రోడ్లపైకి చేరి నడవలేని పరిస్థితి దాపురించింది. అదే పరిస్థితి ప్రస్తుతం పాత పెట్రోల్ పంపు వెనక ఉన్న కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో మురికి కాలువలు నిర్మించకపోవడం వల్ల ఇలా సమస్య వస్తుందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చుట్టుపక్కల చిన్నపాటి లోతట్టు ప్లాట్లు ఉన్న అందులో వర్షపు నీరు కుంటను తలపించే విధంగా చేరుతుంది. దీంతో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పట్టించుకుని సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ ఔదార్యం





**పెద్ద శంకరంపేట జూలై 19 సిరి న్యూస్) :** హార్థిక ఇబ్బందులతో ఉన్న సాయం చేయాలనే సంకల్పం ఉంటే చాలు ఎలాగైనా చేయవచ్చు అని నిరూపించిన పెద్ద శంకరంపేట బి.ఆర్.ఎస్ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తన ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నా...తన సొంత డబ్బులతో శంకరంపేట లోని డబల్ బెడ్ రూమ్లు వద్ద నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న డబల్ బెడ్ రూమ్ వాసులకు తన మంచి మనసుతో సేవ చేయాలనే సదుద్దేశంతో బోర్ నుండి సంపులోకి పైప్ లైన్ వేయించారు.. కాలనీలో నడవడానికి వీలు లేకుండా ఉన్న రోడ్డును కూడా తన సొంత డబ్బులతో మొరం వేయించి తన మంచితనాన్ని ఔదార్యాన్ని చాటుకున్నా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్..

# ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించిన రైతులు



**అల్లాదుర్గం.. జులై 19 (సిరి న్యూస్) :** సిద్దిపేట్ జిల్లాలోని ఆయిల్ పామ్ తోటలను శనివారం మెదక్ జిల్లాకు చెందిన 100 మంది రైతులు అల్లాదుర్గం వ్యవసాయ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో సందర్శించారు.. ఈ సందర్భంగా లీవ్ పామ్ కంపెనీ డైరెక్టర్ డా. వై. ఎస్. రంగ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అయి పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తుండటంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. చీడ పీడల బెడద తక్కువగా ఉండటం. 30 ఏళ్ల వరకు ఆదాయం లభించే అవకాశం ఉండటం, బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పదం చేసుకోవడంతో రైతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారనీ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందని ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 20,500/- ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,05, 000/-ఆదాయం వచ్చి ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు లక్ష యాభై వేలు/-పొందవచ్చనీ తెలియజేశారు.

రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 కిలోమీటర్లు లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కం పనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరు వాత నియమ నిబంధనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి లీవ్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణారావు, అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




- విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడవద్దు
- లక్ష్యసాధనతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- విద్యార్థిని విద్యార్థులు కలిసి మెలసి ఉండాలి
- జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ హేమలత

**నర్సాపూర్, జూలై 19 (సిరి న్యూస్) :** జాతీయ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో చింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ పాల్గొన్నారు వీరికి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో స్వాగతం పలికారు కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటరు అనంతరం విద్యార్థులతో ఏర్పాటుచేసిన యాంటీ ర్యాగింగ్ పై న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జూనియర్ ,సీనియర్ అనే తేడా లేకుండా, కలిసిమెలిసి ఉండాలి లక్ష్యసాధన కోసం పట్టుదలతో చదువుకొని గురువులను గౌరవించి తల్లిదండ్రుల కలలని సాఫల్యం చేయాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడితే చట్టపరంగా కఠినంగా శిక్షించబడతారని మీ భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకోదన్నారు. విద్యార్థులు మహనీయులను ఆశయాలను తీసుకొని పట్టుదలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి అన్నారు. అనంతరం ఎం. హేమలత ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏ ఎస్ ఐ, నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఆదెప్ప, డా.సురేష్, కార్యక్రమ నిర్వాహకులు. అధ్యాపకులు సమీరా, శ్రీనివాస్, రమేష్, రవి, ఆరిఫ్, హేమంత్, లీగల్ సర్వీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కృతిమ మేదస్సుతో విద్యా ప్రమాణాలు మెరుగు

- మండల విద్యాధికారి విట్టల్

**చిలిపిచెడ్, జూలై 19 (సిరి న్యూస్) :** మండలంలోని గౌతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, తండాల పాఠశాలను ఎం ఈ ఓ విఠల్ సందర్శించి పాఠశాలలో రికార్డులను తనిఖీ చేయడం జరిగింది . ఎం ఈ ఓ మాట్లాడుతూ నూతన కృత్రిమ మేధస్సుతో టెక్నాలజీ సాయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగవుతున్నాయని.మండలంలోని అన్ని పాఠశాలలో నూతన బోధన పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు బోధన చేయాలని తెలియజేయడం జరిగింది ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఐ పి విద్యార్థుల ప్రగతిని అంతర్జాలం నమోదు చేయాలని అదే విధంగా ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి రావాలని సమయానికి రాని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని తెలియజేశారు.



## ఆపదలో ఉన్నవారి ఆపద్బాంధవుడు

# రఘునందన్ రావు

- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన బీజేపీ నాయకులు
- కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**నార్సింగి, జులై 19 (సిరి న్యూస్) :** మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సహకారం తో పట్టణ కేంద్రానికి చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన లక్షా నలభై ఎనిమిది వేల చెక్కులను బీజేపీ నాయకులు శనివారం అందజేశారు. చెక్కులను మంజూరు చేసిన రఘునందన రావు, పార్టీ జిల్లా, మండల నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకునే నాయకుడు రఘునందన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరసింహులు, సీనియర్ నాయకులు నరేష్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం



**చేగుంట జూలై 19 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి మాత,దేవాలయ ఆషాడ మాస బోనాల జాతర, ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర వ్వహించారు, ఉత్సవాల్లో భాగంగా నేడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, హోమము, పూర్ణహుతి, తో పాటు స్థానిక హనుమాన్ దేవాలయం నుండి 108 కలశములచే,ఊరేగింపుగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, చేగుంట ప్రజలే కాకుండా ,వివిధ మండలాల, గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు, పాత్రులు కావాలని తెలిపారు, ఆదివారం అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందని,అదేవిధంగా సోమవారం ఫలహార బండి ఊరేగింపు చేయడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు, అమ్మవారు కృపా, కటాక్షాలతో,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగుండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసుకే శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వీధికుక్కల దాడి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి



- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం
- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**శివంపేట్ జూలై 19 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని రుప్ల తండాలో వీధి కుక్కల దాడిలో జరుకుల ఓబ్యా లావణ్య దంపతుల మూడేళ్ల నితిన్ శుక్రవారం బయట ఆడుతుండగా కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు ఈ విషయం తెలుసుకున్న శివంపేట్ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి నితిన్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి పబ్బ మహేష్ గుప్తా 10000 వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు. పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ జన్మదిన జరుపుకొని 24 గంటలు గడవక ముందే కుక్కల దాడిలో బాలుడు చనిపోవడం బాధాకరమన్నారు . ఇలాంటి ఘటన మన మండలంలో మొదటి సారిగా జరిగింది . ఇలాంటి చర్యకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబానికి పరామర్శించి తగిన ఆర్థిక సాయం చేయాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి పశు సంవర్ధక శాఖ రెవెన్యూ మండల పరిషత్ అధికారుల తో మాట్లాడి వీధి కుక్కల నుండి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాలోత్ రూప్ల ,రాము, వినోద్ , మూడవత్ నర్సింగ్ జరిపుల రాజేందర్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు..

# వీధి కుక్కలతో జాగ్రత్త

- సాయి సింధు



**చిన్నశంకరంపేట జూలై 19 (సిరి న్యూస్) :** చిన్న శంకరం పేట మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సింధు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామల్లో ఊరు కుక్కలు రెచ్చిపోతున్నాయని గత రెండు జూన్, జూలై, నెలల్లో 60 మంది కుక్క కాటు చికిత్సకు వచ్చారని ఆమె పేర్కొన్నారు. కుక్క కరిచిన వెంటనే గాయం అయిన చోట సబ్బుతో శుభ్రంగా కడగాలి గాని కారంపొడి, పసుపు లాంటివి పెట్టకూడదు అని సూచించారు. అస్పత్రిలో వాక్సిన్ సిద్ధంగా ఉన్నాయని కుక్క కాటుకి గురైన వారు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని లేదంటే రేబిస్ వ్యాధి సోకే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని, ఒకవేళ పెంపుడు కుక్కలు ఉంటే వాటికీ వాక్సిన్ వేపించుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్



**మసాయిపెట్ /చేగుంట జులై 19 (సిరి న్యూస్):** మసాయిపెట్ మండల పరిదిలోని పోతన్ పల్లి గ్రామం ఉన్న ఉన్నత ప్రభుత్వ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ , ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పాఠశాలను ఉపాధ్యాయులు, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై, ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులచే, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి,విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని,,ప్రైవేట్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలి

- ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**వెల్దుర్తి జులై 19 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగడిపేట ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి రాధా కిషన్,సందర్శించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల వెల్దుర్తి యందు నాలుగో తరగతి లో గణితం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు దివ్య తరగతిని పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్క్ బుక్స్ ప్రతిరోజు చూడాలని తెలియజేశారు. ఉపాధ్యాయులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని, ప్రైవేట్ విద్యార్థులు మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ.యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సృజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విష్ణు స్కూల్‌లో బోనాల వేడుకలు

- పోతరాజు వేషాలతో విద్యార్థులు
- వివిధ దేవతల ఆకృతితొ బోనాలు



**నర్సాపూర్ జూలై 19 (సిరి న్యూస్) :** ఆషాడమాసం సందర్భంగా నర్సాపూర్ విష్ణు ఉన్నత పాఠశాలలో శనివారం వైభవంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు ముందుగా గౌరిమాత పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం బోనాల పండుగ విశిష్టతను పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. 6 నుండి 10 వ తరగతి విద్యార్థులు వివిధ జానపద గీతాల పై నృత్య ప్రదర్శనలు చేశారు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో విద్యార్థులకు బోనాల పండుగ ఆవశ్యకతను తెలియజేశారు విద్యార్థులు భక్తి గీతాలను ఆలపించి, గ్రామ దేవతల ఆకృతులతో విద్యార్థులు బోనాలను అందంగా అలంకరణ చేశారు.కొంత మంది విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో అందరిని ఆకట్టుకున్నారు. అమ్మవారి ఆకృతులను చిత్ర లేఖన కళను ప్రదర్శించి తమ భక్తిని చాటుకున్నారు. విద్యార్థులకు చదువు మంచిగా రావాలని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కు ధన్యవాదాలు తెలియజేశారు

# కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు బోనాల ఉత్సవాలు

**చేగుంట జూలై 19 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి, ప్రవేట్ పాఠశాల లో శనివారం బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని, ఆషాడ మాసం పురస్కరించుకొని, ముందస్తుగా పాఠశాలలో విద్యార్థులు, అమ్మవారి వేషధారణలో, పోతరాజు, విన్యాసాలతో,సంప్రదాయాలను గుర్తు చేస్తూ, అందరిని ఆకట్టుకునేలా అలరించారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, విద్యార్థిని విద్యార్థులు, సంప్రదాయ దుస్తులతో అందరిని,ఆకట్టుకునేలా బోనాల పండుగ,విశిష్టత తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పి నాగరాజు డైరెక్టర్, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



- ఆర్డీవోకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్ జూలై 19 (సిరి న్యూస్) :** సెట్విన్ కార్యాలయం లో సర్టిఫికెట్ ల పంపిణి కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించకపోవడం చాలా సిగ్గుచేటు,ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమే, వెనుక ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు గారి ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరం ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మాణిక్ రావు గారి ఫోటో లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తున్నా ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలు తాగదని , కనీసం అధికారులు గౌరవించకపోవడం చాలా దుర్మార్గపు చర్య ,అధికరుల తీరుతో ప్రజలే ముక్కు మీద వేలు వేసుకున్న పరిస్తితి , దీనిపై తప్పకుండా స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్నారు .ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్, నాయకులు వహీద్,ఆనందం,ఇస్మాయిల్, వెంకట్, నర్సింహా రెడ్డి,శంకర్ పటేల్,దీపక్ అప్పి, నిజామ్,గణేష్,చంద్రయ్య,వెంకట్ సాగర్, రాతోడ్ భీమ్ రావు నాయక్, మోహన్ రాతోడ్,దశ్రత, లావణ్ సందీప్, మధు, సంతోష్ సాగార్, ప్రవీణ్ మేస్సి, ఇంజి, మోహన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్‌ల పనితీరుపై ఏపీడీ ఆగ్రహం

**ఝరాసంగం జూలై 19 (సిరి న్యూస్) :** టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై డిఆర్డిఓ ఏపీడి బాలరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన ఝరాసంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25 సంవత్సరాలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం 10000 సామాజిక తనిఖీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదట గ్రామాల్లో వారం రోజులపాటు బిఆర్ పిలు ఉపాధి పనులపై ఆడిటింగ్ నిర్వహించారు. మండలంలో 465 ఉపాధి హామీ పనులకు గాను సుమారు రూ,10 కోట్లకు పైగా ఖర్చు చేశారు. చిలమామిడి గ్రామంలో పాత పనులకు గాను కొత్తగా రికార్డు చేసి నిధులు కాజేసినట్లు బిఆర్ పి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదే గ్రామంలో మళ్లింపు కాలువలు, వర్కులేషన్ ట్యాంక్ లో కూడా



కొలతలు చేయడంలో తేడా చూసి సుమారు రూ, రెండు లక్షల వరకు అదనంగా డబ్బులు అందజేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా హాజరు వేసి పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులు సరిగా రాయడం లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు సుధాకర్ మంజుల, విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, భోజిరెడ్డి, ఏపీవో రాజకుమార్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# బంగారు పతకాన్ని సాధించిన గీతం విద్యార్థిని సాహితి




- పథకాన్ని అందజేసిన గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావు
- సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు
- తల్లిదండ్రుల కల నెరవేర్చాలనే దిశగా సాహితి ప్రయత్నం

**పటాన్ చెరు, జూలై 19 (సిరి న్యూస్) :** మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కన్న కలలు నెరవేర్చాలని సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు సాగుతుంది ఓ యువతి. దీనిలో భాగంగానే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలోని గీతం విశ్వవిద్యాలయం లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సాహితీ బంగారు పతకాన్ని సాధించింది. దీన్ని గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావుల చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది. జనగాం జిల్లా ఓబుల్ కేశ్వాపూర్ కు చెందిన రాఘవరెడ్డి టీవీ9 ఛానల్ లో పటాన్ చెరు నియోజకవర్గం స్టింగర్ గా పని చేస్తున్నారు. భార్య లక్ష్మి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తుంది. వీరికి ఉన్న ఇద్దరు పిల్లల్లో సాహితీ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలని కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే తాను చదివిన బ్యాచిలర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశం ప్రేరణతో ప్రజలకు సేవలు అందించేందుకు సివిల్ సర్వీస్ ను ఎంపిక చేసుకుని దానికి తర్ఫీదు పొందుతుంది. సివిల్స్ కోసం మరింత కష్టపడి తల్లిదండ్రుల ఆశను నెరవేర్చి పేద ప్రజలందరికీ సేవలందిస్తానని సాహితి చెబుతోంది.

# రోడ్డు ప్రమాదం

**నారాయణఖేడ్ జులై 19 (సిరి న్యూస్) :** ఖేడ్,నియోజకవర్గం నిజాంపేట శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ఫ్యామిలీ ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎర్రోళ్ల సాయిలు, అతడి భార్య మీనా, కుమారుడు అఖిల్‌తో కలిసి బైక్ పై ఆసుపత్రి కోసం నారాయణఖేడ్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో మూలమలుపు వద్ద వీరి బైకును టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. బాలుడు అఖిల్ బైక్ పై నుండి ఎగిరి రోడ్డు పక్కన పడడంతో స్థానికులు గుర్తించారు. సాయిలు, అతని భార్య మీ నాకు తీవ్ర గాయాలు అయ్యాయి, మీనా కాపాడండి.. కాపాడండి.. అంటూ ప్రాధేయపడడంతో కొందరు కార్లలో, ఆటోలలో తరలించేందుకు ప్రయత్నించినా సఫలం కాలేదు. ప్రయాణికులు కొందరు 108 అంబులెన్స్, 100 కి ఫోన్ చేశారు. నారాయణఖేడ్లో ఒకటే అంబులెన్స్ ఉండడంతో మనూర్ నుంచి అంబులెన్స్ రావడం జరిగింది. 40 నిమిషాల పాటు అంబులెన్స్ కోసం వేచి చూడాల్సి వచ్చింది. అనంతరం పోలీసులు, అంబులెన్స్ రావడంతో క్షతగాత్రులను నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలంలో వివరాలు సేకరించారు.

# ప్రమాదాలకు నిలయాలు కల్వర్టులు



**సదాశివపేట. జులై 19 (సిరి న్యూస్) :** సదాశివపేటలో కల్వర్టులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. సుభాష్ రోడ్డులో మూలమలుపు వద్ద కల్వర్టుకు పెద్ద గొయ్యి ఏర్పడటం ద్వారా వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. ములమలుపు వద్ద ఉండటం ద్వారా వాహనదారులు చూడకుండా వాహనం మలిపినట్లైతే ఆ గోయి లోనే పడాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. శాస్త్రి రోడ్డులో కల్వర్టు మధ్యలో రంధ్రం ఏర్పడటం ద్వారా ఆ కల్వర్టు దగ్గరికి పోయేదాకా కూడా కనిపించని పరిస్థితి దానివల్ల వాహనాలు అందులో పడటంతో వాహనదారులు గాయాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆ శాఖకు సంబంధించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కల్వర్టులను బాగు చేయాలని వాహనదారులు కోరడం జరుగుతుంది.

## మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



**ఝరాసంగం జూలై 19 (సిరి న్యూస్) :** రానున్న జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలకు కచ్చితంగా 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గొల్ల సునీత డిమాండ్ చేశారు. ఝరా సంగం లో శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ, మహిళలు నేడు విద్య, ఉద్యోగం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ముందుకు వెళ్తున్నా, రాజకీయాల్లో ఇంకా సరైన ప్రాతినిధ్యం లేదు. రాజకీయాల్లో సుస్థిర స్థానం కల్పించాలంటే స్థానిక సంస్థల నుంచి ప్రారంభించి మహిళలకు అర్హత ప్రకారం అవకాశాలు ఇవ్వాలి," అని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న 33% రిజర్వేషన్‌ను 50%కు పెంచడం అనేది సమయావకాశం, అని ఆమె స్పష్టం చేశారు. మహిళలు పల్లె స్థాయిలోనూ, పట్టణాల్లోనూ సామాజిక మార్పుకు కారకులుగా మారుతున్నారనీ, వారిని పాలనా భాగస్వాములుగా చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

## ఆత్మ కమిటీ ఛైర్మెన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**జహీరాబాద్ జూలై 19 (సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని పి.వి.ఆర్ గార్డెన్ లో జరిగిన కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ లింగారెడ్డి గారు నూతన ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా వారిని మాజీ మంత్రి డా॥చంద్రశేఖర్ గారు వారి ప్రమాణ స్వీకారంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు, కాంగ్రెస్ నాయకులు ఖాజా గారు,పంతుల్ అశోక్ గారు,గౌసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.